ఘనంగా పంద్రాగస్టు వేడుకలు


బాకారంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తదితరులు


భోలక్‌పూర్ గుల్షన్‌నగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, కార్పొరేటర్ గౌస్ ఉద్దీన్


జవహర్‌నగర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు


ముషీరాబాద్ చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ నాయకులు


బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు పార్కులో జాతీయ జెండా ఆవిష్కరణలో మాజీ ఎంపీ వి. హనుమంతరావు


బస్‌భవన్‌లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, అధికారులు

పంద్రాగస్టు వేడుకలను ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. కాలనీలు, బస్తీల్లో ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ, పలు పార్టీల కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటారు.

\- ముషీరాబాద్/అంబర్‌పేట, జోన్ బృందం (ఆంధ్రజ్యోతి)


అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసీల్దార్ వీరాబాయి


కవాడిగూడ తాళ్లబస్తీలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ముషీరాబాద్ మండల తహసీల్దార్ కొర్ర రానా ప్రతాప్‌సింగ్


రాంనగర్ ఎస్ఆర్‌టీ కాలనీలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు, వీఆర్వోల గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు విజయ్‌రావు


అంబర్‌పేట పీఎస్‌లో త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్న సీఐ అశోక్, పోలీసు సిబ్బంది


గోల్నాక ఖాద్రీబాగ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ డి. అశోక్‌కుమార్


మోతీ మార్కెట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కాచిగూడ సీఐ చంద్రకుమార్


కవాడిగూడ సింగాడికుంట చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేసిన గాంధీనగర్ ఎస్ఐ నయీమ్‌ఖాన్


కవాడిగూడ భాగ్యలక్ష్మి నగర్‌లో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న గాంధీనగర్ సీఐ రాజు


చిక్కడపల్లి నగర గ్రంథాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ పళని కదిరవన్


చిక్కడపల్లిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న రాంనగర్ కార్పొరేటర్ కె. రవిచారి తదితరులు


బాగ్‌అంబర్‌పేటలో జాతీయ పతాకావిష్కరణలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి


ప్రేమ్‌నగర్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు


గోల్నాక జైస్వాల్ గార్డెన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తదితరులు


నింబోలిఅడ్డలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి


ఇందిరాపార్కు చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేసిన కవాడిగూడ కార్పొరేటర్ జి. రచనశ్రీ


చిక్కడపల్లి జనప్రియ అబోడ్స్ అపార్ట్‌మెంట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్


ముషీరాబాద్ వార్డు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్


నల్లకుంట కూరగాయల మార్కెట్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఓయూ ఏసీపీ జగన్, సీఐలు జగదీష్, శ్రీనివాస్


గోల్నాక కృష్ణానగర్‌లో స్వాతంత్ర్య దినోత్స వేడుకల్లో సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. మహేందర్ తదితరులు


మహనీయుల వేషధారణలో రాంనగర్‌లోని కాకతీయ హైస్కూల్ విద్యార్థులు


ముషీరాబాద్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

'సివిల్స్ అభ్యర్థులు జాతీయభావాన్ని పెంపొందించుకోవాలి'

చిక్కడపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, విద్యార్థులు జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ సూచించారు. గురువారం అశోక్ నగర్‌లోని అమిగోస్ ఐఏఎస్ అకాడమీలో సివిల్స్ పరీక్షలపై నిర్వహించిన ఉచిత అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సివిల్స్ అధికారులు మంచి, మానవత్వం, ఆదర్శానికి మారుపేరుగా నిలవాలన్నారు. మహనీయుల త్యాగాలతో మనం సాధించుకున్న స్వాతంత్ర్యం విలువైందన్నారు. అమిగోస్ విద్యాసంస్థ డైరెక్టర్ ఎంఆర్ రెడ్డి, ప్రొఫెసర్ గణేశ్, చీఫ్ మెంటార్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలి

బర్కత్‌పుర, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ అభివృద్ధికి సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని కాచిగూడ డిపో మేనేజర్ టి.రఘు కోరారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను గురువారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా గతంలో ఉద్యోగులకు జారీ చేసిన చార్జ్‌షీట్, షోకాజ్ నోటీసులను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మెనేజర్ శ్రీనివాసులు, ఏఎంఈ వాసవి, ఎస్‌టీఐ బాలమణి తదితరులు పాల్గొన్నారు.


సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేస్తున్న డీఎం టి. రఘు

కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో 80 శాతం ఫీజు రాయితీ

బర్కత్‌పుర, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో ఆన్‌లైన్‌లో శిక్షణ పొందేవారికి 80 శాతం ఫీజు రాయితీ ఇస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ సాయి శ్రీమాన్‌రెడ్డి తెలిపారు. ఒక కంప్యూటర్ కోర్సులో జాయిన్ అయిన అభ్యర్థులకు మూడు కోర్సులు ఉచితంగా నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. ఆన్‌లైన్‌లో శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న అభ్యర్థులు ఈ కోర్సుల్లో చేరడానికి అర్హులన్నారు. కోర్సుల వ్యవధి రెండు నుంచి ఆరు నెలల వరకు ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 9505800050 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

మహిళలపై దాడుల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలి

ముషీరాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని భోలక్‌పూర్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కె.ఎం శంకర్ డిమాండ్ చేశారు. గురువారం భోలక్‌పూర్‌లోని గంగపుత్ర సంఘం భవనంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గంగపుత్ర సంఘం మహిళలు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందిస్తూ వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ గంగపుత్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు పి. లక్ష్మమ్మ, ప్రధాన కార్యదర్శి కవిత, నాయకులు భైరు ఆనంద్, శ్రీరాములు, బాబూరావు, వినోద్, నీరజ, సాయికుమార్ పాల్గొన్నారు.


భోలక్‌పూర్ గంగపుత్ర సంఘం అధ్యక్షురాలు లక్ష్మమ్మను సన్మానించిన సంఘం అధ్యక్షుడు కేఎం శంకర్

రంగుల పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

మహిళకు స్వల్ప గాయాలు

అంబర్‌పేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): గోల్నాక వడ్డెర బస్తీలోగల రంగుల పరిశ్రమలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది, ఈ ప్రమాదంలో పరిశ్రమలో పనిచేస్తున్న ఓ మహిళ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అంబర్‌పేట తిలక్‌నగర్‌లో నివసిస్తున్న అరవింద్‌లాల్ వడ్డెర బస్తీలో శ్రీకృష్ణ రంగుల పరిశ్రమ నిర్వహిస్తున్నాడు. చర్చికాలనీ అన్నపూర్ణనగర్‌లో నివసిస్తున్న కృష్ణ భార్య లత(39) పరిశ్రమంలో పనిచేస్తోంది. గురువారం ఆమె పనికి వెళ్లింది. ఉదయం 11.30 గంటల సమయంలో డాంబర్, టర్పెంటాయిల్ కలుపుతుండగా మంటలు చెలరేగి పరిశ్రమ మొత్తం వ్యాపించాయి. సమాచారం అందుకున్న మలక్‌పేట ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పరిశ్రమలో పనిచేస్తున్న ఓ వ్యక్తి మంటలను చూసి పారిపోయాడు. లతకు స్వల్ప గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అగ్ని ప్రమాదంలో పరిశ్రమలోని ఏసీలు కాలిపోయాయి. దాదాపు రూ. 25 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు పరిశ్రమ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటన స్థలాన్ని ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఏసీపీ రఘు సందర్శించారు. పరిశ్రమ యజమాని అరవిందలాల్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు. సంఘటన స్థలాన్ని కార్పొరేటర్ దూసరి లావణ్య సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.


పరిశ్రమలో ఎగసిపడుతున్న మంటలు

భారీ వర్షం

- **లోతట్టు ప్రాంతాలు జలమయం**

గురువారం రాత్రి గంటపాటు కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు గాంధీనగర్ డివిజన్ అరుంధతినగర్, రాంనగర్ డివిజన్ సూర్యనగర్‌లో మోకాలి లోతు వరకు వరద నీరు చేరింది. ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. కార్పొరేటర్ రవిచారి వెంటనే సూర్యనగర్ చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వరద నీరు వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు.

\- చిక్కడపల్లి, ఆంధ్రజ్యోతి


సూర్యనగర్‌లో నిలిచిన మోకాలి లోతు నీరు


అరుంధతినగర్‌లో ప్రవహిస్తున్న వరద నీరు

కారు ఢీకొని విద్యార్థి మృతి

ఖైరతాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని విద్యార్థి మృతి చెందాడు. వరంగల్ సోమన్‌పల్లి మండలం, చిట్యాలకు చెందిన మారపల్లి వంశీ(24) నిజాం కళాశాలలో ఎంఏ చదువుతూ హాస్టల్‌లో ఉంటున్నాడు. బుధవారం రాత్రి ఆహార పదార్థాల కోసం బయటకు వెళ్లిన అతడిని కారు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన వంశీని అపోలో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అదేరోజు అర్ధరాత్రి మృతి చెందాడు.

ప్రమాదం జరిగిన వెంటనే పారిపోయిన కారు డ్రైవర్, మరో వ్యక్తి సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారు. ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వంశీ కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసులు సర్దిచెప్పడంతో వారు శాంతించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరంలో వెయ్యి మందికి పరీక్షలు

రాంనగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దయారా మార్కెట్‌లోని ప్రోకేర్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరానికి హాజరైన వెయ్యిమందిని వైద్యులు పరీక్షించి మందులు అందజేశారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, మక్కా మసీదు ఇమామ్ డా. హఫీజ్ మహ్మద్ రిజ్వాన్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

రైలుకింద పడి యువతి ఆత్మహత్యాయత్నం

బర్కత్‌పుర, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రైలు కిందపడి ఆత్మహత్యకు యత్నించింది ఓ యువతి. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం 5.30 గంటల సమయంలో కాచిగూడ - విద్యానగర్ రైల్వే స్టేషన్ల మధ్య 25 ఏళ్ల వయసుగల యువతి రైలు కిందపడి ఆత్మహత్యకు ప్రయత్నించింది. తీవ్రంగా గాయపడిన ఆమెను పోలీసులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.


సుజాతను సత్కరిస్తున్న వైశ్య హాస్టల్ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ జి. ధనుంజయ్

వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

బర్కత్‌పుర, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత కోరారు. గురువారం కాచిగూడ వైశ్య హాస్టల్‌లో వైశ్య హాస్టల్ ట్రస్ట్‌బోర్డు, హాస్టల్ కమిటీ సంయుక్తాధ్వర్యంలో ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ.. వైశ్య విద్యార్థులు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ జి. ధనుంజయ్, హాస్టల్ అధ్యక్షుడు ఉప్పల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి రవి ప్రసన్నకుమార్, కోశాధికారి పి. రాజేశ్వర్, ట్రస్ట్‌బోర్డు కార్యదర్శి విశ్వనాథం నాగేశ్, కోశాధికారి కూర రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానం అందుకున్న అనంతలక్ష్మి, కవులతో వెంకటరెడ్డి, రఘుశ్రీ

కవులకు సత్కారం

చిక్కడపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో గురువారం త్యాగరాయగానసభలో బహుభాషా కవిసమ్మేళనం, సాహితీ ప్రముఖులకు పురస్కార ప్రదాన కార్యక్రమాలు జరిగాయి. సాహితీవేత్త కసిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మానవతావాది ఉమ్మడిసింగు హనుమంతరావు స్మారకపురస్కారాన్ని ఆధ్యాత్మిక ప్రసంగీకురాలు, సాహితీరంగ ఉద్దండులు అనంతలక్ష్మికి బహూకరించారు. ఈ సందర్భంగా కవులను సత్కరించారు. కార్యక్రమంలో విద్యావేత్త రాధా కుసుమ, మానస సంస్థ కార్యదర్శి కవి రఘుశ్రీ, రామచంద్రరావు, భవానీ, భాస్కర్, భాను, తిరుమల వెంకటస్వామి పాల్గొన్నారు.

'తెలంగాణ బుక్ ట్రస్ట్'లో పుస్తక ప్రదర్శన

చిక్కడపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బుక్ ట్రస్ట్ ప్రగతిశీల సాహిత్యానికి కేంద్ర బిందువు అని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా.రియాజ్ అన్నారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని తెలంగాణ బుక్‌ట్రస్ట్ కార్యాలయంలో పుస్తక ప్రదర్శనను రియాజ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఉద్యమాలకు సంబంధించిన సాహిత్యాన్ని విస్తృతంగా తీసుకురావాల్సిన అవసరం మరింత ఉందన్నారు. పోటీపరీక్షల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ కార్యదర్శి చంద్రమోహన్, ఏవీఎన్ రాజు, హరిశంకర్, రాములు, వీరయ్య, చక్రవర్తి, జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న రియాజ్